- అమెరికాలో అమూల్ పాలు విక్రయం
- స్వతంత్ర అభ్యర్థిగా పన్నీర్ సెల్వం పోటీ
- నీటి వృథాపై 22 కుటుంబాలకు జరిమానా
- హున్సా గ్రామంలో హోలీ పిడిగుద్దులాట
- రైళ్లలో రెండు నెలలముందే సీట్లన్నీ ఫుల్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




**ఉజ్జయిని గుడిలో అగ్నిప్రమాదం**

మహాకాళేశ్వరుడికి భస్మ హారతి ఇస్తుండగా దుర్ఘటన

14 మంది పూజారులు, సహాయకులకు గాయాలు

8 మంది పరిస్థితి విషమం › 11


మంగళవారం TUESDAY 26.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 291 ‖ వెల (Price) రూ.6.50 | పాడ్యమి

మంగళవారం, సూర్యోదయం: 6-15, సూర్యాస్తమయం: 6-28. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి పగలు 2-45 వరకు. నక్షత్రం: హస్త పగలు 1-33 వరకు, తదుపరి చిత్త. వర్జ్యం: రాత్రి 10-28 నుంచి రాత్రి 12-15 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-55 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-42 నుంచి ఉదయం 9-31 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-10 నుంచి రాత్రి 11-57 వరకు. అమృతకాలం: ఉదయం 6-49 నుంచి ఉదయం 8-37 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


బ్యాంకుల్లో రుణాలున్న రైతులెవరూ రూపాయి కట్టొద్దు!. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తం. ఇప్పటివరకు లోన్ తీసుకోనోళ్లు పోయి తెచ్చుకోండి. రుణమాఫీ చేశాక బ్యాంకువాళ్లు మళ్లీ లోన్లు ఇస్తరు.

- అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి

# రైతన్నను రచ్చకీడ్చి...

## బజార్లో నిలబెట్టిన బ్యాంకర్లు... రుణం చెల్లించాలని వేధింపులు

కాంగ్రెస్ గెలిచింది. రేవంత్ సీఎం అయ్యారు. డిసెంబర్ 9 గడిచిపోయింది. చేస్తామన్న రుణమాఫీ అటకెక్కింది. రైతు మాత్రం సర్కారు సాయానికి దూరమై.. లోనుకు లోకువై.. బ్యాంకుల ముందు తలదించుకునే ఉన్నాడు. మెదక్ జిల్లా కొత్వాల్‌పల్లిలో రుణాలు చెల్లించలేదని రైతుల్ని ఊరిమధ్యన నిలబెట్టిన దృశ్యం.. కొంచెం అటూ ఇటూగా ఇప్పుడు ప్రతి పల్లెలో కనిపిస్తున్నది.

- ఇప్పటికిప్పుడు బ్యాంకు రుణాలు కట్టాల్సిందే
- ప్రభుత్వం మాఫీ చేస్తే.. ఆ పైసలు మీకే ఇస్తం
- సీఎం రేవంత్‌రెడ్డి హామీతో మాకేం సంబంధం?
- రైతులపై ఒత్తిడి తెస్తున్న బ్యాంకు అధికారులు
- మెదక్ జిల్లాలో రైతులకు లోన్ నోటీసులు

మెదక్, మార్చి 25 (నమస్తే తెలంగాణ) : 'రేవంత్‌రెడ్డితో మాకు సంబంధం లేదు.. బ్యాంక్ నుంచి తీసుకున్న రుణాలు కట్టాల్సిందే.. ప్రభుత్వం నుంచి ఏవైనా డబ్బులు వస్తే అవి మీకు ఇస్తాం' అంటూ బ్యాంక్ అధికారులు రైతులతో వాగ్వాదానికి దిగారు. మెదక్ జిల్లా రేగోడ్ ఏపీజీవీబీ అధికారులు రుణాలు తీసుకున్న రైతులకు లీగల్ నోటీసులు అందజేశారు. మూడురోజుల క్రితం కొత్వాల్‌పల్లి గ్రామానికి వచ్చిన బ్యాంకు అధికారులు గ్రామ నడిబొడ్డున 'సకాలంలో రుణాలు › 3వ పేజీలో




మెదక్ జిల్లా రేగోడ్ మండలం కొత్వాల్‌పల్లిలో లోన్లు తీసుకున్న రైతులను ఇలా ఊరి మధ్యలోకి పిలిపించి, నడిరోడ్డుపై నిలబెట్టి.. ప్లకార్డులు ప్రదర్శిస్తూ, రుణాలు చెల్లించాలంటూ హెచ్చరిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది

# కాంగ్రెస్ మెడలు వంచుతం

## రైతు సమస్యలపై స్పందించకుంటే లక్షలాది మందితో సచివాలయం ముట్టడి

- రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది
- ఒక్క హామీ అయినా నెరవేర్చారా?
- బ్యాంకర్లు రజాకార్లను తలపిస్తున్నారు
- లీగల్ నోటీసులు పంపిస్తున్నారు
- పంటరుణాలు ఎవరూ చెల్లించవద్దు
- ఎకరాకి 25 వేల పరిహారం చెల్లించాలి
- నేటి నుంచి పంట పొలాల సందర్శన
- మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి



సీఎంగారూ కాంగ్రెస్‌లో చేరికల మీద కాదు.. రైతుల కన్నీటి చారికలపై దృష్టి పెట్టండి. నష్టపోయిన రైతుల వివరాలు సేకరించండి. ప్రకృతి వైపరీత్యాల సాయానికి ఎన్నికల కోడ్ అడ్డుకాదు -హరీశ్

- దగా కాంగ్రెస్

రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చారా?

1- రూ.2 లక్షల రుణమాఫీ దగా
2- రైతులు, కౌలుదార్లకు ఎకరానికి రూ.15 వేలు దగా
3-వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు దగా
4- క్వింటాలు వరికి రూ.500 బోనస్ దగా

హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉన్నదని, అకాల వర్షాలతో ఓ వైపు రైతులు తీవ్రంగా నష్టపోతే, మరోవైపు పంట రుణాలు చెల్లించాలంటూ బ్యాంకర్లు నోటీసులు పంపిస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు పంటరుణాలు చెల్లించాల్సిన పనిలేదని, తాము అండగా ఉండి ప్రభుత్వం మెడలు వంచుతామని పేర్కొన్నారు. వడగండ్ల వర్షాలతో ఓ వైపు పంటలు నష్టపోతే, మరోవైపు సాగునీరు, కరెంటు లేక › 2వ పేజీలో

- **మాకు నీళ్లివ్వరా?**



దేవాదుల ద్వారా పంట పొలాలకు సాగునీరు అందించాలని జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల రైతులు సోమవారం మొండికుంటస్టేజీ వద్ద నిరసనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ఎండిపోయిన పంటలకు పరిహారం అందించాలని నినాదాలు చేశారు. రైతుసంఘం నాయకుడు కొత్తపల్లి బాలనర్సయ్య నేతృత్వంలో ఈ ఆందోళన జరిగింది. - బచ్చన్నపేట

- **మా నీళ్లిస్తే ఊరుకోం!**



శ్రీరాంసాగర్ వరద కాలువలో నిల్వ ఉన్న నీటిని వేములవాడ నియోజకవర్గానికి విడుదల చేయడాన్ని రైతులు సోమవారం అడ్డుకున్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని ఎత్తిపోసుకోవాలని స్పష్టంచేశారు. తమ పంటలను ఎండబెట్టి.. కిందికి నీటిని తీసుకెళ్తామంటే ఊరుకోబోమని ఇరిగేషన్ అధికారులను హెచ్చరించారు. -కమ్మర్‌పల్లి



వచ్చే ఐదేండ్లలో పదవీ విరమణ పొందేవారు..

| సంవత్సరం | ఉద్యోగులు |
|---|---|
| 2024 (మార్చి నుంచి డిసెంబర్) | 8,194 |
| 2025 | 9,213 |
| 2026 | 9,231 |
| 2027 | 8,917 |
| 2028 | 8,496 |
| మొత్తం | 44,051 |

■ సంవత్సరం ■ ఉద్యోగులు

## మాటల రాజా..

# బాండ్ బాజా!

## రిటైరైతే నగదు ఇవ్వరు

- ప్రభుత్వోద్యోగులకు పోస్ట్ రిటైర్మెంట్ ఆర్థిక ప్రయోజనాల చెల్లింపులకు ఖజానా ఖాళీ!
- 31 నుంచి పదవీ విరమణలు షురూ
- వచ్చే ఐదేండ్లలో 44 వేల మంది రిటైర్
- వేతనాలు, పెన్షన్లకే రూ.55 వేల కోట్లు
- రిటైర్మెంట్లతో మరో 40 వేల కోట్ల భారం
- జీపీఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్ బాండ్ల రూపంలో చెల్లించే యోచనలో సర్కార్

హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణలు ఈ నెలాఖరు నుంచి పునఃప్రారంభం కానున్నాయి. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును గత కేసీఆర్ సర్కారు 58 ఏండ్ల నుంచి 61 ఏండ్లకు పెంచిన విషయం తెలిసిందే. ఆ జీవో గడువు ఈ నెల 31తో ముగియనున్నది. మూడేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ నెల నుంచే పదవీ విరమణల సీజన్ ప్రారంభంకానున్నది. అయితే పదవీ విరమణ తరువాత లభించే ఆర్థిక లబ్ధితో ప్రశాంతంగా గడపాలనుకుంటున్న ఉద్యోగుల కోరికలు నెరవేరాల కనిపించడం లేదు. ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను నగదు రూపంలో కాకుండా బాండ్ల రూపంలో ఇవ్వాలని యోచిస్తున్నట్టు తెలిసింది. ఈ ఒక్క ఏడాదిలో ఎనిమిది వేలమందికి › 2వ పేజీలో

**ఆర్టీసీ ఉద్యోగులకు 43.2% డీఏ**

- త్వరలో బకాయిలన్నీ చెల్లించనున్న రాష్ట్ర ప్రభుత్వం › 2
- ఇవ్వాల్సింది 51.5శాతం కాగా, 43.2 శాతంగా స్థిరీకరణ
- ఆశించినస్థాయిలో జీతం పెరగలేదన్న నిరాశలో ఉద్యోగులు

**హోలీ వేడుకల్లో 14 మంది మృతి**

- వార్ధా నదిలో స్నానానికి వెళ్లి నలుగురు.. ఎస్సారెస్పీ కెనాల్‌లో ఇద్దరు మృత్యువాత
- నందపల్లి పెద్ద చెరువులో పడి మరో ఇద్దరు దుర్మరణం › 6
- ట్యాంక్ కూలి చిన్నారి మృతి
- మరికొన్ని ఘటనల్లో ఐదుగురు

**ఎంపీ హెగ్డేకు బీజేపీ షాక్**

- 400 సీట్లిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని అనంత్‌కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలు
- టికెట్ నిరాకరించిన బీజేపీ
- లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి నష్టం జరగవద్దనే?! › 11


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 54 | 118 | 203 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 140 | 231 |

Conditions Apply.

Issued in the interest of consumers


# బీసీ వర్సెస్ రెడ్డి

## కాంగ్రెస్‌లో ముదురుతున్న వివాదం.. పదవుల్లోనూ రెడ్లకే ప్రాధాన్యం



- రచ్చకెక్కితే చర్యలంటూ పీసీసీ హెచ్చరిక
- పార్టీ క్రమశిక్షణ చర్యలు బీసీ నేతలకేనా?
- కోమటిరెడ్డి, జగ్గారెడ్డిని హెచ్చరించలేదేం?
- మహేశ్‌కుమార్‌గౌడ్‌పై బీసీ నేతల మండిపాటు
- మున్నూరుకాపు నేతలే టార్గెట్: క్రాంతికుమార్

హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది మొదలు నిత్యం ఆ పార్టీలో ఏదో ఒక అసంతృప్తి రగులుతూనే ఉన్నది. పార్టీలో, ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి వన్ మ్యాన్ షోను సీనియర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా పార్టీలో, ప్రభుత్వంలో తమకు సరైన గుర్తింపు లభించడం లేదంటూ బీసీ నేతలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. పీసీసీ నాయకత్వ తప్పిదాలను ఎత్తిచూపిన బీసీ నేతలపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరిస్తుండటం, అదే సమయంలో క్రమశిక్షణ మీరిన రెడ్డి సామాజికవర్గం నాయకుల విషయంలో నిశ్శబ్దంగా ఉండటాన్ని తట్టుకోలేకపోతున్నారు. బీసీ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తే.. ఎంతటి సీనియర్లు అయినా క్రమశిక్షణ చర్యలు తప్పవని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ › 5వ పేజీలో

**కాంగ్రెస్ డబుల్ గేమ్?**

- ఓవైపు ఎంఐఎంతో దోస్తీ.. మరోవైపు ఎంబీటీతో చర్చలు › 5
- హైదరాబాద్ పార్లమెంట్‌పై కన్ను
- ఎంఐఎంను ఓడించాలని ప్లాన్



# బీఆర్ఎస్ టికెట్లలో బీసీలకు పెద్దపీట

- జనరల్ స్థానాల్లో సగం వారికే
- రిజర్వ్ స్థానాల్లోనూ సమన్యాయం
- ఇద్దరు మహిళలు, మరో ఇద్దరు మాజీ సివిల్ సర్వెంట్లకు అవకాశం



హైదరాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ › 5

# మీరు చేస్తున్నదే.. మేం చేశాం!

## ప్రభుత్వ ఆదేశాల మేరకే పనులు

- మా ఇంట్లో సోదాలు చేయాల్సిన అవసరమేంటి?.. మనం మనం పోలీసులం
- క్యాన్సర్ చికిత్స కోసం అమెరికాకు వచ్చిన!
- జూన్, జూలైలో హైదరాబాద్‌కు వస్తా..
- ఒక పోలీసు ఉన్నతాధికారితో ఫోన్‌లో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు!



హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 25 (నమస్తే తెలంగాణ): ఫోన్ ట్యాపింగ్, ఆధారాల ధ్వంసం కేసులో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు అమెరికా నుంచి స్పందించినట్టు తెలిసింది. ఒక పోలీసు ఉన్నతాధికారికి ఫోన్ చేసి మాట్లాడినట్టు సమాచారం. క్యాన్సర్ చికిత్స కోసం అమెరికాకు వెళ్లానని, చికిత్స తర్వాత జూన్, జూలైలో హైదరాబాద్‌కు వస్తానని చెప్పినట్టు తెలిసింది. 'మాకు అప్పటి ప్రభుత్వం ఏం చెబితే ఉద్యోగిగా ఆ పనిచేశాం. ఇప్పుడు మిమ్మల్ని పని చేయించినట్టే మమ్మల్ని కూడా పని › 2వ పేజీలో

అక్కడ అలా...

**బెంగాల్ మంత్రికి ఈడీ సమన్లు**

- సోదాలు జరిగిన 3 రోజులకే..
- 2 కేసులతో ఉక్కిరిబిక్కిరి › 11



ఇక్కడ ఇలా...

**బీజేపీలో చేరిన గాలి జనార్దన్**

- కమలంలోకి మైనింగ్ కింగ్
- తన పార్టీ సైతం విలీనం › 11



**క్షమాపణలు చెప్పి.. రూ.10 కోట్లు చెల్లించండి**

- యూట్యూబ్ చానళ్లు, మీడియా సంస్థలకు కేటీఆర్ బావమరిది రాజేంద్రప్రసాద్ లీగల్ నోటీసులు
- డ్రగ్స్ కేసులో అసత్య కథనాలపై ఆగ్రహం › 2